


శనివారం 8 నవంబర్ 2025

పేజీలు : 10




# సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పారిశుద్ధ్య సమస్యపై కలెక్టర్ ఆగ్రహం

- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి ని సస్పెన్షన్ చేయాలని ఆదేశం
- పదవ తరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి.
- ఎఫ్ ఆర్ ఎస్ ను సక్రమంగా వినియోగించాలి.

2లో





# విద్యార్థులకు న్యాయం చేయని సీఎం రాజీనామా చేయాలి

-ఎమ్మెల్యేల జీతాలు ఆపి విద్యార్థులకు స్కాలర్షిప్ లు చెల్లించాలి

-విద్యాశాఖ మంత్రిని నియమించని ప్రభుత్వం దిగిపోవాలి

-స్కాలర్ షిప్ లు విడుదల చేయకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం

-రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను విస్మరించడం హేయమైన చర్య

-స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లు విద్యార్థుల హక్కు

-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్

-800మంది విద్యార్థులతో జోగిపేటలో భారీ ర్యాలీ

మిగతా 2లో



రోడ్ల పైన విద్యార్థులు..
ఆఫీసు రూంలో ఉపాధ్యాయులు

* విద్యార్థుల బాధ్యత ఎరుగని ఉపాధ్యాయులు
* నేరడిగుంట పాఠశాలలో మంచి నీటి కటకట
* మధ్యాహ్న భోజన సమయంలో తాగడానికి నీల్లు లేక..
* ప్లేట్లు పట్టుకొని గ్రామంలోని మోటార్ల వద్దకు వెల్లిన విద్యార్థులు
* విద్యార్థులను రోడ్లపైకి పంపడం పట్ల గ్రామస్తుల ఆగ్రహం
* మోటారు పాడైతే మేమేం చేస్తామంటున్న ఉపాధ్యాయులు

గుంట గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే.. పాఠశాలలో సరైన నీటి వసతి లేక, ఉన్న అరకొర సదుపాయాలు అందరికీ సరిపోక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాల విద్యార్థులకు సరిపడా నీళ్లు లేక ప్లేట్లు కడిగేందుకు గ్రామంలోని బోర్ల వద్దకు వెళ్లారు. పిల్లలు పాఠశాల సమయంలో బయటికి

గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తి క్రమశిక్షణకు మారు పేరు. విద్యాబుద్ధులతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణనేర్పించాల్సిన ఉపాధ్యాయులు తమకేమీ పట్టనట్లు, విద్యార్థుల బాధ్యత తమరిది కాదన్నట్లు వ్యవహరించడం పట్ల ఉపాధ్యాయుల తీరు పట్ల గ్రామంలో విమర్శలు గుప్పుమంటున్నాయి. చేసేది బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగం సమాజాన్ని తీర్చిదిదెందుకు ఆహరహం తపించే



## ప్రజా జ్యోతి కథనానికి స్పందన

అందోలు, నవంబర్07, (ప్రజాజ్యోతి): అందోలు మండలం నేరడిగుంట గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నీటి వసతి లేక ఎంగిలి ప్లేట్లు కడగడానికి విద్యార్థులు ప్లేట్లు పట్టుకొని రోడ్లపై నడుచుకుంటూ గ్రామంలోకి వెళ్లిన సంఘటనపై ప్రజాజ్యోతిలో 'విద్యార్థులు రోడ్లపైన.. ఉపాధ్యాయులు ఆఫీస్ రూమ్ లో' అంటూ శుక్రవారం ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. గ్రామ కార్యదర్శి ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలలో నెలకొని ఉన్న నీటి కొరతను తీర్చారు. పాఠశాలలో త్వరితగతిన నీటి వసతి పునరుద్ధరణ జరగడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# రాజంపేట నుండి ఈద్గా వరకు సి సి రోడ్ నిర్మాణం, ఫిల్టర్ బెడ్ లో అభివృద్ధి పనుల కోసం 2 కోట్ల నిధులు విడుదల

రాజంపేట రోడ్ నుండి ఫిల్టర్ బెడ్ మీదుగా ఈద్గా వరకు సిసి రోడ్ , మంజూరు

రాజంపేట ఫిల్టర్ బెడ్ లో కంపౌండ్ వాల్, సిసి, వాచ్ మెన్ రూం, లైటింగ్ ఏర్పాటు కు నిధులు మంజూరు

ఈ పనులు చేపట్టేందుకు రూపాయలు 2 కోట్ల నిధులు విడుదల చేయించిన నిర్మల, జగ్గారెడ్డి

అతి త్వరలో పనులు ప్రారంభం

మిగతా 2లో



### సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో

### పారిశుద్ధ్య సమస్యపై

# కలెక్టర్ ఆగ్రహం

**సంగారెడ్డి , నవంబర్ 7, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ సమస్యపై కలెక్టర్ పి. ప్రావీణ్య, ప్రధానోపాధ్యాయులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంగారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో శానిటేషన్ సమస్య, ఎఫ్ఆర్ఎస్ సిస్టం సరిగా అమలు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా పాఠశాలలో మూత్రశాలలు మరుగుదొడ్లను పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉండడం తో పాటు , పాఠశాలలో శానిటేషన్ సమస్య కలెక్టర్ దృష్టికి రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని సస్పెన్షన్ చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ను ఆదేశించారు . పాఠశాలలో సానిటేషన్ సిబ్బందిని తొలగించి నూతన శానిటేషన్ సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించారు . ఎఫ్ఆర్ఎస్ సిస్టం పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులు అయ్యేలా ఇప్పటి నుండే ఉపాధ్యాయులు, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుకు ఉపాధ్యాయులు సిబ్బంది కృషి చేయాలని ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

## రేషన్ షాపుల తనిఖీ చేసిన తాసిల్దార్ బి. అశోక్




**కొండాపూర్ ప్రజా జ్యోతి** ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన బ్యాగులలో రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు మండల పరిధిలోని తొగర్పల్లి గ్రామంలో ని రేషన్ షాపులను శుక్రవారం కొండాపూర్ మండల తహసిల్దార్ అశోక్ తనిఖీ చేసి,రేషన్ కార్డ్ రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన బ్యాగులలో రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అశోక్, మండల అధికారులు పాల్గొన్నారు.

# విచిత్ర వేషాధారణ.. వానరాలు అదిరేనా..?

### చింపాంజీ వేషధారణలో నరుడు

### పరుగులు తీసిన వానరాలు





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**
రాష్ట్రంలో కోతులు బెడద విపరీతంగా పెరిగిపోతుంది. పల్లె పట్టణం అనే తేడా లేకుండా వానరాలు దాడులు చేస్తున్నాయి. ఆహార వేటలో భాగంగా అడవులను వదిలి గ్రామాల మీద పడుతున్న మర్కటాలు. ఓవైపు పంట పొలాలను నాశనం చేస్తూ మరోవైపు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. గ్రామాల్లోకి ఒకేసారి వందల సంఖ్యలో కోతులు చేరి విధ్వంసం సృష్టిస్తున్నాయి. అలాంటి ఘటన నర్సాపూర్ మున్సిపాలిటీలోని పలు కాలనీలలో వానరాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను బెంబెలితిస్తున్నాయి. నిత్యం కోతులతో విసుకు చెందిన పట్టణవాసులు ఇంటి బయటికి రావాలంటే జంకుతున్నారు. వాటిని తొలగించేందుకు నర్సాపూర్ మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ నయీముద్దీన్ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టాడు. వానరాలు చింపాంజీలకు భయపడుతాయి కాబట్టి నరుడుకి చింపాంజీని పోలిన దుస్తులను ధరింపజేయించి పట్టణంలోని ప్రతి వార్డులలో కలియ తిప్పారు. దీంతో వానరాలు నిజమైన చింపాంజీనే వస్తుందనుకొని కోతులు గుంపులుగా పరుగులు పెట్టాయి. దీంతో పట్టణ వాసులు నయీమ్ చేసిన ఆలోచనను అభినందించారు.



# విద్యార్థులకు న్యాయం చేయని సీఎం రాజీనామా చేయాలి



**అందోలు, నవంబర్07, (ప్రజాజ్యోతి):** స్కాలర్షిప్ లు ఫీజు రీయింబర్స్మెంట్ లు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర సీఎం రాజీనామా చేయాలని అందోల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక కళాశాలల విద్యార్థులు జోగిపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా బయలుదేరిన విద్యార్థులు ఎమ్మార్వో కార్యాలయం ముందు బైఠాయించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో మధుకర్ కు తమ డిమాండ్లను తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న చేతగాని ప్రభుత్వం గద్దె దిగిపోవాలని అన్నారు. విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని, స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్ మెంట్ విద్యార్థుల హక్కు అని అన్నారు. ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై చూపిస్తున్న శ్రద్ధ విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న అంశంపై ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, రాష్ట్రవ్యాప్తంగా వేల మంది విద్యార్థులు స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ అందక చదువు మధ్యలోనే ఆపి వేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ చొరవ తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. విద్యార్థుల స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ లు విడుదల చేయకపోతే త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులతో తరలివచ్చి పెద్ద ఎత్తున సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అందోల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నాని, నిఖిల్, శంకర్, ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు శ్రీనివాస్, నర్సింహులు, రాజు, రాకేష్, సందేశ్, మమత, కవిత, అనిత, మల్లేశ్వరీ, అఖిల్, నవనీత తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట నుండి ఈద్గా వరకు సి సి రోడ్ నిర్మాణం, ఫిల్టర్ బెడ్ లో అభివృద్ధి పనుల కోసం 2 కోట్ల నిధులు విడుదల

**సంగారెడ్డి , నవంబర్ 7 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ఇటీవల సంగారెడ్డి ఫిల్టర్ బెడ్ వద్ద జగ్గారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ రాజంపేట రోడ్ నుండి ఫిల్టర్ బెడ్ మీదుగా ఈద్గా రోడ్ పూర్తిగా చెడిపోయిందని, వర్షాలు వస్తే బురదమయంగా మారి నడవటానికి వీలు లేకుండా మారిందని రోడ్డును బాగు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానికులు ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. అదేవిధంగా ఫిల్టర్ బెడ్ లో వాచ్మెన్ రూం లేదని , సిసి లేక ఇబ్బందులు పడుతున్నామని ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ రోడ్డు బురదమైన మారుతుందని కావున ఈ రోడ్డును పరిశీలించడం జరిగిందన్నారు . ఆ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారుల జగ్గారెడ్డి సూచించారు. ఈ ప్రతిపాదనల పై టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల , జగ్గారెడ్డి వినతి మేరకు అధికారులు 2 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది.

# ఘనంగా వందేమాతరం వేడుకలు






**సంగారెడ్డి , నవంబర్ 7, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి** :- యావత్ భారత జాతిని ఏకం చేసి, భారతీయులందరిలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన గీతం "వందేమాతరం" అని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు.

వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శు క్రవారం సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం చారిత్రాత్మక ప్రాధాన్యం సంతరించుకుందని, అది భారతీయులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య సమరానికి ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సామూహిక గీతాలాపన కార్యక్రమం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఎయిడెడ్ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఒకేసారి నిర్వహించ బడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

### వందేమాతరం గీతాలాపనలో బిజెపి నాయకులు...

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద శంకరంపేట లోని సంస్కార్ విద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వందేమాతరం గీతాలాపనలో పేట మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు సామూహికంగా కలిసి జాతీయ జెండాను చేత పట్టుకొని వందేమాతరం గీతాలాపన చేశారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు.. కోణం విట్టల్.. పేట మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. నాయకులు భూషణం సురేష్ అనిల్ సాయి కుమార్ .. సంస్కార్ విద్యాలయ కరస్పాండెంట్ సీతారాం దేశ్పాండే , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు....

### వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి ఉంది

**సంగారెడ్డి, నవంబర్ 7, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :- జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా



పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్యఅతిథిగా పాల్గొని , విద్యార్థులతో కలిసి సామూహికంగా ఆలపించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ...




వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి విద్యార్థి ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

### ముస్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో..

**అల్లాదుర్గం నవంబర్ 07 (ప్రజాజ్యోతి)** వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల వ్యాప్తంగా శు క్రవారం ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలో వందేమాతరం గేయాలాపన ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో భాగంగా ముస్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఐ శంకర్, ఉపాధ్యాయులు విద్యార్థులతో సామూహిక గీతాలాపన



నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన సిబ్బందితో కలిసి నిర్వహించారు. వారు మాట్లాడుతూ బంకిన్ చంద్ర చటర్జీ రచించిన ఈ గేయం నేటితో 150 సంవత్సరాలు పూర్తి కావడం జరిగింది అని, దేశభక్తి చాటే ఈ గీతాన్ని రచించిన చటర్జీ మహానీయుడని కొనియాడారు. మండల వ్యాప్తంగా ఆయా పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయంలో, వేడుకలు ఘనంగా నిర్వహించారు.

### స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం వందేమాతరం. మండల తహసిల్దార్ శ్రీనివాస చారి

**కొల్చారం( ప్రజాజ్యోతి), నవంబర్ 6** : భారతీయు లందరిలో స్వాతంత్ర కాంక్షలు రగిలించిన గీతం వందేమాత రం గేయం అని తహసిల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొల్చారం లోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించిన వందేమాతరం గీతం ప్రజల్లో స్ఫూర్తి నింపిందన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస చారి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు జైలులో కూడా వందేమాతరం గీతం ఆలపించి ఉత్తేజం పొందారన్నారు. నాటి స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు భారతదేశ చరిత్రలో వందేమాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాడవాడలా గీతం ఆలపించేలా ప్రత్యేక వందేమాతరం కార్యక్రమం చేపడుతున్నట్లు అన్నారు. 150 సంవత్సరాల క్రితం బెంగాలీ రచయిత బంకిం చంద్ర చటర్జీ వందేమాతరం గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిన కార్యక్రమానికి తహసిల్దార్ శ్రీనివాస చారి, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, ఎస్సై మహమ్మద్ మొయినొద్దీన్, మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి, మండల సర్వేయర్ అనురాధతో పాటు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం సిబ్బంది, విద్యార్థినులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం వందేమాతరంమండల తహసిల్దార్ బి. అశోక్.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షలు రగిలించిన గీతం వందేమాత రం గేయం అని తహసిల్దార్ అశోక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొండాపూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు వందేమాతరం గీతం ప్రజల్లో స్ఫూర్తి నింపిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు జైలులో కూడా వందేమాతరం గీతం ఆలపించి ఉత్తేజం పొందారన్నారు. నాటి స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొంది చేందుకు భారతదేశ చరిత్రలో వందేమాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాడవాడలా గీతం ఆలపించేలా ప్రత్యేక వందేమాతరం కార్యక్రమం చేపడుతున్నట్లు అన్నారు. 150 సంవత్సరాల క్రితం బెంగాలీ రచయిత బంకిం చంద్ర చటర్జీ వందేమాతరం గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిన కార్యక్రమంలో ఆర్ఐ రాజు రెవెన్యూ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

### విశ్రాంత ఉద్యోగుల వందేమాతర గీతాలాపన

**అందోలు, నవంబర్07, (ప్రజాజ్యోతి):** బకించంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జోగిపేట పట్టణ విశ్రాంత ఉద్యోగులు శుక్రవారం వందేమాతర గీతాలపన చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ.. బంకించంద్ర చటర్జీ 1885 వ సంవత్సరం నవంబర్ 7న రచించిన వందేమాతర గీతం స్వతంత్ర ఉద్యమ సమయంలో భారతీయు లందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చిందని, స్వతంత్ర పోరాటంలో వందేమాతర గీతాన్ని ప్రత్యేక పాత్ర అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జోగిపేట లో వందేమాతర గీతాలపన లో పాల్గొనడం సంతోషంగా ఉందంటూ స్వతంత్ర ఉద్యమం నాటి స్మృతులను స్మరించుకున్నారు.

# ప్రపంచ ప్రజల చూపు ఎర్రజెండా వైపు



## దేశానికి కేరళ వామపక్ష ప్రభుత్వమే ఆదర్శం

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్

**కొండాపూర్ ప్రజా జ్యోతి** ప్రపంచంలోని మొదటి సోషలిస్టు ప్రభుత్వ స్థాపనను ఇంతకుముందు ప్రభుత్వాలు మారినా, రాజ్యాలు మారినా దోపిడీ లేని సమసమాజ నిర్మాణానికి మార్గం చూపిన సోవియట్ రష్యా అక్టోబర్ మహా విప్లవం అని, ప్రపంచానికి దోపిడీ లేని సమాజం సాధ్యమని ఆచరణాత్మకంగా రుజువు చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు.

ఈరోజు కొండాపూర్ మండల కేంద్రంలో "అక్టోబర్ మహా విప్లవం – సోషలిజం ఆవశ్యకత" పైన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా అతిమేల మానిక్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ..

"శాంతి –భూమి –ఆహారం",

"అన్ని అధికారాలు సోవియట్‌లకే" 1917 నవంబర్ 26న సోషలిస్టు విప్లవం విజయం సాధించిందని అన్నారు. అక్టోబర్ విప్లవం ప్రపంచవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు, వలస వ్యతిరేక పోరాటాలు జరిగాయని అన్నారు "తత్వవేత్తలు ప్రపంచాన్ని వివిధ రూపాల్లో విశ్లేషించారు అసలు సంగతి దాన్ని మార్చటమే." కార్ల్ మార్క్స్ అన్నాడు. లెనిన్ శాస్త్రీయంగా ఆచరణలో చూపించాడు. సమాజ మార్పుకు వర్గపోరాటమే ప్రధాన సాధనం అని మార్క్స్–ఎంగెల్స్‌లు చెప్పిన సిద్ధాంతాన్ని రష్యాలో లెనిన్ కార్యరూపం దాల్చించా

సోషలిస్టు ప్రభుత్వం తీసుకున్న మార్పులు

యుద్ధం నుండి రష్యాను తప్పించడం రైతులకు భూమి పంపిణీ "దున్నేవానికి భూమి"

కార్మిక నియంత్రణకు చట్టబద్ధత బ్యాంకులు, రైల్వేలు, పరిశ్రమలు ప్రభుత్వ అధీనంలోకి ఉచిత విద్య, ఆరోగ్య సేవలు రాజ్యాంగం స్త్రీలకు సమాన హక్కులు, కార్మిక రక్షణ కల్పించ బడ్డాయని అన్నారు కమ్యూనిస్టు సిద్ధాంతాలు విఫలం కాలేదని అన్నారు.

పెట్టుబడిదారీ విధానం చరిత్రలో శాశ్వతం కాదు. సోషలిజమే ప్రత్యామ్నాయం.

**అక్టోబర్ మహావిప్లవ స్ఫూర్తి**

మానవాళి మనుగడకు నిర్మాణానికి అవసరమైన మార్గం అని అన్నారు.. పెట్టుబడిదారి వ్యవస్థ సంక్షోభాల పుట్ట అని, పరిష్కారం చూపలేదని అన్నారు. దోపిడీ లేనట్టుగా వ్యవస్థ సోషలిజం ప్రత్యామ్నాయమని అన్నారు ప్రపంచ ప్రజల చూపు ఎర్రజెండా వైపు ఉండొస్తుందని అన్నారు. దేశానికి కేరళ వామపక్ష ప్రభుత్వమే ఆదర్శమని అన్నారు. విద్యా వైద్యం అక్షరాస్యత సాధించి పేదరికం లేని దేశంలోని మొదటి రాష్ట్రంగా కేరళ రాష్ట్రం ఘన కీర్తి సాధించింది అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సిపిఎం ఎర్ర జెండా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు..

ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కే రాజయ్య, జిల్లా నాయకులు అశోక్ మండల కమిటీ సభ్యులు బాబురావు, ప్రవీణ్ నాయకులు, శివకుమార్, ప్రశాంత్,రాజు, రమేష్,శేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## జూనియర్ సివిల్ జడ్జ్ హేమలత




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ హేమలత పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్ కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జాతీయ న్యాయ సేవ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సివిల్ జడ్జ్ హేమలత హాజరై మాట్లాడారు. నిరుపేద కుటుంబాలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం కోసం గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరికి చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని సంకల్పంతో న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రతిష్టాత్మకంగా లీగల్ సర్వీస్ అథారిటీ ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా న్యాయ సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజిపి సుధాకర్, ఎస్సై రంజిత్ రెడ్డి,ఎక్సైజ్ ఎస్సై అరుణ, కోర్ట్ సూపర్డెంట్ సూర్య ప్రకాష్, లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపారాణి, లోకదాల బెంజ్ మెంబర్ మధుశ్రీ శర్మ, సీనియర్ న్యాయవాదులు అంజిరెడ్డి, జాఫర్, ఖాజా, న్యాయవాదులు, ప్రభాస్, శ్రీనివాసరావు, ప్రభాకర్, రాజు నాయక్, నాగరాజు, ఆరిఫ్, సాయిరాం, రవి లీగల్ సర్వీస్ కోడ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రతినెలా వేతనాలు, బిల్లులు చెల్లించాలి

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్

## సీఐటీయూ అధ్వర్యంలో ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా




**జహీరాబాద్, నవంబర్ 07( ప్రజా జ్యోతి న్యూస్)** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద భోజనాలు వండి, వడ్డించి పెడుతున్న కార్మికు లకు కనీసం ప్రతి నెల వేతనాలు బిల్లులు కూడా చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని తక్షణమే వేతనాలు, బిల్లులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం జహీరాబాద్ ఆర్డీఓ ఆఫీస్ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ ఈ పథకంలో పేద మహిళలు మాత్రమే పని చేస్తారని, సరుకులు తేవడానికి కార్మికులు తమ బంగారం వస్తువులను సైతం కుదువ పెట్టి పనులు చేస్తున్నారనీ అయినా రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం కనికరం లేకుండా పోవడం సరయింది కాదని అన్నారు. ఇప్పటికే రెండు నెలలుగా బిల్లులు వేతనాలు పెండింగ్లో ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని అన్నారు. ఇచ్చే మూడు వేల వేతనం కూడా ప్రతినెలా ఇవ్వకపోవడం ఇదేం దౌర్భాగ్యమైన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సావిత్రమ్మ, పుష్ప, లక్ష్మమ్మ, కిష్టమ్మ, సుగుణమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.